విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 29, జనవరి 2025 | 8 పేజీలు

మత్స్యకారుల సంక్షేమానికి

ప్రభుత్వం అండ

వెలిగళ్ళులో 4.80 లక్షల చేప పిల్లలు విడుదల

రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు

: మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-గాలివీడు: మత్స్యకారుల సంక్షేమానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మత్స్యశాఖ వారి ఆధ్వర్యంలో గాలివీడు మండలంలోని వెలుగల్లు ప్రాజెక్టులో 4.80 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నార న్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం వారికి సబ్సిడీపై వలలు, బోట్లు, ఐస్ బాక్సులు మోటార్ సైకిల్ ఇచ్చి ఆదు కోవడం జరుగుతుందన్నారు. మత్స్యకాం ులు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వి నియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. గాలివీడు మండలంలో దాదాపు 300 కుటుంబాలు చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని -3లో



కొంత మొత్తం ఇస్తేనే

ఇన్సూరెన్స్

పంట కోత ప్రయోగాల్లో డబ్బులు డిమాండ్

రైతులతో వసూళ్లకు ప్రయత్నం

వై.కోడూరులో రూ.1.50లక్షలు కోరిన వైనం



విశాలాంధ్ర- యర్రగుంట్ల : రైతులు రబీ సీజన్‌లో సాగుచేసిన బుడ్డ శనగ పంటకు సంబంధించి ఎకరాకు రూ.480 వంతున ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా జిల్లా వ్యాప్తంగా ఆశించిన మేరకు బుడ్డశనగ పంట దిగుబడి లేదని ఒక వైపు కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు గరిష్టంగా రెండు నుండి మూడు క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పంట కోత పనులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో -5లో

డ్వాక్రా మహిళలకూ

పీఎం సూర్యఘర్

విశాలాంధ్ర-రాయచోటి: పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని డ్వాక్రా మహిళలకు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాయితీపై ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్‌లను అమర్చనున్నారు. ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళల కోసం మరో వినూత్న కార్యక్రమా న్ని తీసుకొచ్చిం ది. కేంద్ర పథకమైన పీఎం సూర్యఘర్ యోజనను డ్వాక్రా మహిళలకు కూడా అమలు చేస్తోంది. ఈ మేరకు రాయితీతో డ్వాక్రా మహిళల ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా -2లో

రాష్ట్రానికే ఆదర్శంగా ఆటోమేషన్ కిచెన్‌లు

మోడల్ కిచెన్స్ ఏర్పాటు చేయనున్న పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆకాంక్షిత జిల్లాలో ఎంపికైన ఆకాంక్షిత బ్లాకులలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేస్తున్న ఆటోమేషన్ కిచెన్స్ (మోడల్ కిచెన్) లను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఆకాంక్ష బ్లాకుల అభివృద్ధి పరిశీలనలో భాగంగా... మంగళవారం చింతకొమ్మ దిన్నె మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, జె. కొత్తపల్లె ఉన్నత పాఠశాల లను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలిం చారు. మొదటగా చింతకొమ్మ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జె. కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో నిర్మించ తలపెట్టిన ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) భవన నిర్మాణాలకు సంబంధించి స్థల పరిశీలన, అనుకూల తలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబం దిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడారు. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులతో మాట్లాడి.. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తున్నారా లేదా అని అడుగుతూ అక్కడి వంటగది సౌకర్యాలను పరిశీలించారు. సరుకులు, వంట చెరుకు, వంట గ్యాస్ తదితర వంట నిర్వహణకు అయ్యే ఖర్చు వివరాలను -3లో

ఏడునెలలకే కూటమి ప్రభుత్వం..

ఘోర వైఫల్యం

- పేకాటపై ఉన్న పట్టుదల పాలనపై లేదు
- హామీలన్నీ నెరవేర్చే వరకు వెంటాడుతూనే ఉంటా
- చంద్రబాబు తీరుపై ఎంపీ అవినాష్‌రెడ్డి ధ్వజం

వార్త-8లో

రాష్ట్రానికి చంద్రబాబే...

ఒకపరిశ్రమ

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎంతో అవసరమని రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే. పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు ఉంటేనే అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి అన్నారు మంగళవారం ఆయన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. చంద్రబాబు ఎక్కడ ఉంటే పరిశ్రమలు -2లో

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

శరవేగంగా డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం

మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజ రెడ్డి

విశాలాంధ్ర- మదనపల్లె : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై ప్రత్యేక దృష్టి సారించామని మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం కౌన్సిల్ హాల్ నందు జరిగింది. ఇందులో భాగంగా పలువురు వార్డు కౌన్సిలర్లు తమ వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా, వాటిని సాధ్యమైన మేర పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి మాట్లాడుతూ -3లో

మున్సిపల్ కార్యాలయంలో జగన్ ఫోటో తొలగించండి : టిఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మున్సిపల్ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగించాలని తెలుగు నాడు విద్యార్థి (టిఎన్ఎస్ఎఫ్) తెలుగు యువత నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి పొందురాజు లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సుమారుగా 8నెలలు అయినా మున్సిపాలిటీ కార్యాలయంలో మాజీ సీఎం జగన్ ఫోటో లు తొలగించ లేదన్నారు. అనేక మార్లు కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చినా కూడా స్పందన లేదన్నారు. అందుకే రాతపూర్వకం గా ఇచ్చామన్నారు. మున్సిపల్ కమిషనర్ వైసీపీ నాయకులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జగన్ ఫోటో తొలగించి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఫోటోలు పెట్టాలని అన్నారు.లేని పక్షంలో మున్సిపాలిటీ కార్యాల యం ముందు టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, తేజల ఆనంద్ ,రమేష్ పాల్గొన్నారు.

కూటమి పాలనలో బాదుడు మొదలైంది: కాంగ్రెస్

విశాలాంధ్ర- పులివెందుల: కూటమి పాలనలో బాదుడు మొదలైందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే వివిధ రకాల చార్జీలు, పన్నులు తదితర వాటిని పెంచమని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు హామీల మీద హామీలు గుప్పించారు న్నారు. ప్రస్తుతం పాలన పరిస్థితి చూస్తే వాటిని పెంచకపోతే ప్రభుత్వ పాలన మనుగడ సాధ్యం కాదన్నట్లు చంద్రబాబు చెప్పకనే చెబుతున్నార న్నారు. ఇందుకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు ఓ తార్కానమన్నారు. ఇప్పటికే విద్యుత్ చార్జీలు పెంచారని తిరుపాల్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని, ఈ అప్పులన్నీ తీర్చాలంటే తప్పని పరిస్థితు లలో పెంచుతామంటూ చంద్రబాబు బహిరంగ ప్రకటన చేయడం కూటమి బాదుడకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పులపాలైన ఆంధ్రప్రదేశ్ ను చక్కబెడతనంటూనే మరో వైపు బాదుడుకు తెర లేపడం సర్వత్ర విమర్శలకు దారితీస్తోం దన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఆలోచించుకొని పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించి, అలాగే తదుపరి పెంచనున్న రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా యధావిధి గానే కొనసాగిం చాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తున్నట్లు తిరుపాల్ రెడ్డి వెల్లడించారు.

..ఒక పరిశ్రమ

(మొదటి పేజీ తరువాయి) ఆయన వెంటే ఉంటాయని రాష్ట్రానికి ఆయనే ఒక పెద్ద పరిశ్రమ అని కొనియాడారు. మా యువ నాయకులు లోకేష్ పాదయాత్ర రెండు సంవత్సరాలు అయిందని రాష్ట్రంలో రాక్షస పాలన అంతమందించేందుకు ఆయన 9 నెలలు పాటు తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఇవ్వగలం పాదయాత్ర చేశారని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానా లు నెరవేర్చేందుకు రాష్ట్రాన్ని పరిశ్రమల హబ్ గా మర్చేందుకు ఇటీవల దావోస్ పర్యటనని నిదర్శనం అన్నారు. దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక కంపెనీలు క్యూ కడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు వస్తే యువతకు 20 లక్షల ఉద్యోగా లు వచ్చే విధంగా పనిచేస్తుందని తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్లిందని తెలిపారు. అప్పుల ఊబ నుండి బయటపడేందుకు రెండు సంవత్సరాలు పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ప్రజలకు అందిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు ఏదో విధంగా ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని తెలిపారు. ప్రతి పేదవాడికి గూడు అవసరం అనే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మాణం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. అంతేకాకుండా కొప్పర్తిని పరిశ్రమల హబ్ గా మార్చేస్తారని పరిశ్రమలకు కొప్పర్తిలో స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చారన్నారు రాబోయే రోజుల్లో కొప్పర్తిలో 1000 కోట్లు డెవలప్మెంట్ చేయబోతున్నారని తెలిపారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

30,31న ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా 4వ మహాసభలు: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆటో కార్మికుల కు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి.ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. జిల్లా అధ్యక్షులు వై. హరి డిమాండ్ చేశారు. మంగళవారం కడప నగరం లోని ఏఐటీయూసీ ఆఫీసులో ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి, జిల్లా అధ్యక్షులు వై. హరి మాట్లాడుతూ ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా 4వ మహాసభలు కడప నగరంలో జనవరి 30,31 తేదీలలో జరగబోతున్నాయి. 30 తారీఖున కడప నగరంలోని పాత రిమ్స్ ఆటో స్టాండ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ మీదు గా, ప్రెస్ క్లబ్ వరకు ర్యాలీ ప్రెస్ క్లబ్‌లో బహిరంగ సభ సమావే శం జరుగు తుందన్నా రు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామనుమూర్తి గారు, ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రెటరీ కేసి బాదుల్లా, ఏఐటీయూసీ కడప జిల్లా నాయకులు హాజరౌతారన్నారు. 30న జరిగే ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం 4వ కడప జిల్లా మహా సభలకు ఆటో ర్యాలికి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర అధ్యక్ష కార్యదర్శులు వి. పుల్లయ్య, ఏ.నారాయణ, నగర నాయకులు రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆవరణంలో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర- పులివెందుల: స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఓ వ్యక్తి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘ టన మంగళవారం పులి వెందులలో చోటు చేసుకుం ది. వివరాలిలావున్నాయి. మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన రెడ్డిబో యిన గంగాధర్ అను వ్యక్తి తనను పులివెందుల పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని స్టేషన్ ముందు పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నాకి ప్రయత్నించాడు. వైద్యచికిత్స కోసం స్థానిక ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించ డంతో గంగాధర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని వైద్యులు ఆ మేరకు ధ్రువీకరిం చారు. ఈ విషయమైన సిఐ నరసింహాఉలును వివరణ కోరగా, గంగాధర అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నారన్నారు. ఈ విషయమై పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగింది. అక్రమ సంబంధం కలిగిన వివాహిత భర్తపై గంగాధర్ దాడి చేశారన్నారు. దీంతో బాధితుల పిర్యాదు మేరకు గంగాధరపై అటెంటు మర్డర్ కింద కేసు నమోదు చేయడం జరిగినదని సిఐ తెలిపారు. కేసు నమోదు చేసిన కారణంగా దాడి చేసిన గంగాధర్ కోసం గాలింపు చర్యలు చేపడుతుండగా ఆయన గ్రామం నుండి గాని పరిసర ప్రాంతాల నుండి దొరకకుండా అప్ స్కాండ్ అవడం జరిగినదన్నారు. ఈరోజు పురుగుల మందు డబ్బా తీసుకొని వచ్చి స్టేషన్ ముందు తాగారని అనంతరం వైద్యచికిత్స కోసం గంగాధర్‌ను ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్ లో చేర్పించామన్నారు. హాస్పిటల్ నందు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా గంగాధర్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్లను విధుల నుండి తొలగించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రభుత్వం ఈ నెల 20 నుండి 23వ తేదీ వరకు సమగ్ర శిక్ష, పీఎం పోర్షన్ సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ములకలచెరువు మండలంలోని కస్తూర్బా పాఠశాలలో ఆ బృందం ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించి ఆ పాఠశాల యొక్క స్థితిగతులను తెలుసుకోవడానికి వెళ్లిన విద్యాశాఖ అధికారులకు ఊహించలేని విషయాలు బయటపడటం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంతో పాటు తలస్నానం చేస్తే వంద రూపా యలు ఇవ్వాలని అలా లేని పక్షంలో తమ రాసేటువంటి పరీక్షల్లో మార్కులు తగ్గిస్తామని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది, ఆ పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్ ఆ విద్యార్థులచేత కాళ్ల నొక్కించుకోవడం, ఒళ్ళు నొక్కించుకోవడం తదితర వ్యక్తి చాకిరి చేయించడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వం నియమించిన తనిఖీ ఆడిట్ బృందం ఈ వసతి గృహాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అలా లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులకు ఆయన హెచ్చరించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గాలివీడు: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 13 వ సాధారణ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు జల్లా పద్మావ తమ్మ అధ్యక్షతన నేటి ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ జవహర్ బాబు పేర్కొన్నా రు. అయితే ఇటీవల ఎంపిడిఓ జవ హర్ బాబుపై జరిగిన దాడి దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తాసీల్దార్ భాగ్యలత తెలిపారు. మంగళవారం ఎంపిడిఓ జవహర్ బాబు, ఎస్సై రామకృష్ణతో సమా వేశమైన ఆమె శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలని నిర్ణయించి నట్లు తెలిపా రు. 144 సెక్షన్ అమలు లో వున్నం దున సమావేశాని కి ఎంపిటీసీలు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్ లు,కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధి కారులు, మండల అధికారులు తప్ప ఇతరులెవ్వరూ కార్యాలయంలోకి రాకూడదని సూచించారు.

..పీఎం సూర్యఘర్

(మొదటి పేజీ తరువాయి) సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేసే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ మేరకు సామర్థ్యాన్ని బట్టి రాయితీని అందిస్తోంది. ఒక కిలోవాట్ సోలార్ రూఫ్ టాప్ వ్యయం రూ.70 వేలు ఉంటే అందులో రూ.30 వేల రాయితీ లభిస్తుంది. రెండు కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ రూ.1.40 లక్షలు కాగా రాయితీ రూ.60 వేలు ఉంటుంది. అదే మూడు కిలోవాట్ల సామర్థ్యం ఉన్న రూఫ్‌టాప్ ఏర్పాటు కోసం వ్యయం రూ.1.95 లక్షలు కాగా రాయితీ రూ.78 వేలు వస్తుంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదా రులు వారి ఇంటి విద్యుత్ వినియోగాన్ని బట్టి రూఫ్‌టాప్ సామర్థ్యాన్ని నిర్ణయించుకోవచ్చు. పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద లబ్దిదారు వాటా 10 శాతం పోనూ, మిగతా మొత్తాన్ని 7శాతం వడ్డీ పై బ్యాంకుల ద్వారా రుణం ఇస్తారు. ఈ రుణాన్ని అందించే బాధ్యత సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ) అధికారులది. ఒకవేళ లబ్ధిదారులు 10 శాతం వాటా కూడా చెల్లించలేని స్థితిలో ఉంటే ఆ మొత్తాన్ని బ్యాంకు, స్త్రీనిధి, పొదుపు మొత్తం నుంచి అందిస్తారు. డ్వాక్రా మహిళలకు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అధికారులు కోరుతున్నారు.

ఇచ్చిన మాట తప్పడంలో చంద్రబాబు దిట్ట

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రజలను మోసగించడంలో ఇచ్చిన మాట తప్పడంలో చంద్రబాబు దిట్ట అని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. మంగళవారం ఆయన కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల పై సిఎం చంద్రబాబు మాట తప్పడం ప్రజలను మోసం చేసినట్లే అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏం అయ్యాయి అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని ప్రజలకు మాయ మాటలు చెప్పారన్నారు. అధికారం లోకి వచ్చిన 7 నెలల్లో ఎన్ని హామీలు నెరవేర్చారో ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. ప్రపంచానికి పాఠాలు చెప్పానని గొప్పలు చెప్పే చంద్రబాబు.. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చ కుండా ఆర్థిక పరిస్థితి బాగాలేదు అనడం సరికాదన్నారు. ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా చంద్రబాబు ఎలా హామీలు ఇచ్చారన్నారు. కరోనా లాంటి కష్ట కాలంలో కూడా రాష్ట్రంలోని ప్రతి ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సిఎం జగన్మో హన్ రెడ్డి అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ. రాష్ట్ర ప్రజల కోసం సంక్షేమ క్యాలెండర్ పెట్టి ప్రతి నెలా సంక్షేమ పథకాలు అందించిన ఘనత మా నాయకుడి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఇప్పటి కైనా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోతే ప్రజల కోసం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో. నాయకులు. రామ్మోహన్ రెడ్డి, తోట కృష్ణ, సుబ్బరాయుడు, షఫీ, మాస్టర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర – రాజంపేట: రాజంపేట పట్టణంలో స్థానిక ఎస్ఎఫ్ఐ ఐటిఐ కళాశాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో తనిఖీలు లేకపోవడంతో అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారంగా ఉపాధ్యాయులు వర్గాల మధ్య విభేదాలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములకలచెరువు కేజీబీవీ పాఠశాలలో జరిగిన సామాజిక తనిఖీల్లో విస్తుపోయే వాస్తవాలు మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చాయన్నారు. కలెక్టర్ స్పందించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన అధ్యయనం చేసి ఆ సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అన్నమయ్య జిల్లా కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు. అలా లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షు డు మదన్ మోహన్ రెడ్డి, రాజంపేట ఎస్ఎఫ్ఐ నాయకులు వై వెంకటేశ్వర, పురుషోత్తం, బాలాజీ, విష్ణువర్ధన్, గోపీచంద్, పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకునికి ఘన సన్మానం

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మండలం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న కీర్తిపాటి ప్రసాద్ వర్మ అన్నమయ్య జిల్లా ఉత్తమ గ్రంథాలయ అధ్యాపకునిగా 76 వ గణతంత్ర దినోత్సవం రోజున ఆదివారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న శుభ సందర్భంగా మంగళ వారం ప్రిన్సిపాల్ వై నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో ప్రసాద్ వర్మకు శాలువా కప్పి నిలువెత్తు పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అధ్యాపక బృందం ఎ రాజేశ్వరి,కె లక్ష్మి దేవి, ఎం విజయలక్ష్మి, సి లీలావతి, షేక్ మస్తాన్ సాహెబ్, పిడి చంద్రమోహన్ రాజు, కృష్ణయ్య, నరేంద్ర తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఇలాంటి ప్రశంసా పత్రాలు మరెన్నో అందుకోవాలని అభినందించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరికీ అవార్డు గ్రహీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

యువత ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర – రామాపురం : బిట్స్ కాలేజీ ప్రాంగణంలో రోడ్డు భద్రత నియమాల పైన భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వ ర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా విలువైన ప్రాణాలను కోల్పోకుండా కాపాడిన వారము అవుతామని తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్లు ధరించాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ మాట్లాడుతూ యువత ఆవేశం తగ్గించుకొని ఆలోచన వైపు నడవాలని అన్నారు. అనంతరం విద్యార్థుల కు టీ షర్టు టోపీలు ట్రాఫిక్ రూల్స్ కరపత్రాలు అందించారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నాగేంద్ర, సురేంద్రారెడ్డి, బాలాజీ, లక్ష్మీ నారాయణ, సుబ్బయ్య, పాల్గొన్నారు.

..ఆటోమేషన్ కిచెన్‌లు

(మొదటి పేజీ తరువాయి) అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ ప్లాన్ పై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం సికె మండలంలోని పెద్ద కాంపల్లె గ్రామ రెవెన్యూ పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది వీఆర్వో, విలేజ్ సర్వేయర్ తో.. విలేజ్ మ్యాపును పరిశీలిస్తూ రోవర్ ద్వారా రీ సర్వే ప్రక్రి య ఎలా నిర్వహిస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్దిష్ట గడువులోగా రీ సర్వే పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఆగ్రోస్ డిఎం, ఏడిపి పర్యవేక్షక అధికారి జోయల్ విజయ్ కుమార్, సికె దిన్నె తహసిల్దార్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తక్షణమే రాజీనామా చేయాలి: తులసి రెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లి: సూపర్ సిక్స్ హామీల అమలుపై చేతులెత్తేసిన చంద్ర బాబు నమ్మించి మోసం చేయడమేనని ఇందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్ చేశారు. వేంపల్లిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఊహించిన దాని కంటే దిగజారి పోయింది. రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే కొంత ఆలస్యమవుతుంది. అప్పటివరకూ సంక్షేమ పథకాలు ,సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేం. ప్రజలపై పన్నుల భారం తప్పదు. అని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు చెప్పడం దురదృష్ట కరం,సిగ్గు చేటన్నారు. ఎన్నికలకు ముందే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని చంద్ర బాబుతో సహా అందరికీ తెలు సన్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పుల కుప్ప చేశాడు. 14 లక్షల కోట్ల రూపాయల అప్పు వుంది. అయినప్పటికీ నేను సంపద సృష్టిస్తా. ఇప్పుడున్న అన్ని పథకాలు అమలు చేస్తా. అదనంగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తా. అదనపు పన్నుల భారం, చార్జీల భారం మోపను. టిడిపి కూటమిని గెలిపించ మని ఎన్నికల సంద ర్భంగా చంద్ర బాబు ప్రజలను కోరారన్నారు. ప్రజలు నమ్మి ఓట్లు వేశారని అధికారంలోకి వచ్చారు. ప్లేటు ఫిరాయించారు అని ఏద్దేవా చేశారు. ఇప్పటికే విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం మోపారని .ఇది చాలక వచ్చే నెల 1నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు 20 శాతం పెంచాబోతున్నారన్నారు. ఇది నమ్మక ద్రోహం.నమ్మించి మోసం చేయడమే అన్నారు. చంద్ర బాబు, కూటమి నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చెయ్యాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామ కృష్ణ,చెన్నకేశవ, ఆమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, రమణ,సుబ్బ రాయుడు, వేమారాజా,వేమయ్య,రవి, వెంకటేష్, మహబూబ్ బాషా, మదార్ ,తదితరులు పాల్గొన్నారు.

కమ్మవారిపల్లిలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండల పరిధి లోని దిరసవంచ్ పంచాయతీ కమ్మవారిపల్లి గ్రామం లో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ,ఆంధ్ర ప్రదేశ్ పశుగణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జాతీయ కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమములో 84 కృత్రిమ గర్భ దారణ ద్వారా పుట్టిన దూడలను ప్రదర్శించారు. ఈ కార్యక్ర మంలో దూడలను పరిశీలించి ఆరోగ్యవంతంగా ఉండే మొదటి బహుమతి వెంకట సుబ్బయ్య రెండో బహుమతి రామ్మోహన్ మూడో బహుమతి సుధాకర్ దూడల యజమానులకు అందజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా రైతులకు కూడా బహుమతులతో ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అదనపు సంచాలకులు వెంకట రావు, వారు ప్రారంభించారు. తోట్లపల్లిలో పంచాయతీ పరిధిలో వైద్య శిబిరాన్ని వైద్య అధికారి శిరీష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ చేపట్టారు. ఈకార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శారదమ్మా, పశుసంవర్ధ కు సహాయసంచాలకులు వెంకట సుబ్బయ్య , లక్ష్మి నరసయ్య, నిత్యానంద్ , పశుసంవర్ధక సహాయకులు, కడప డి ఎల్ డివి, శివరామిరెడ్డి, శరత్, గోపాలమిత్ర పాడి పసుపు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర–యర్రగుంట్ల : గ్రామాల అభివృద్దే లక్ష్యంగా అధికారులు పనిచేయడం ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన సాధ్యమవు తుందని స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి స్పష్టం చేశారు. కమలాపురం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైతన్య మాట్లాడుతూ అధికారులు ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుకు సచివాలయ, మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దరిచేరవని ఎమ్మెల్యే గుర్తుచేశారు. నిధులు లేవని పారిశుధ్య కార్మికులు లేరని సాకులు చూపకుండా వీలైనంత వరకు పారిశుద్యం పనులను చేపట్టాలని లేని పక్షంలో గ్రామాలు అపరిశుభ్రతతో దిబ్బలుగా మారిపోతాయని ఎమ్మెల్యే గుర్తుచేశారు. అంతకుముందు ఎమ్మెల్యే చైతన్యను దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అండ

(మొదటి పేజీ తరువాయి) వారందరికీ తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. రాయచోటి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు రాబోయే మూడు సంవత్సరాలలో వెలుగల్లు ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా చేసి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 300 బోర్లు, మరియు మోటార్లు బిగించి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగు తుందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మంజూరు చేయించి ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణ శాఖ నూతన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నివా సం ఉండే వారికి 3 సెంట్లు, మున్సిపాలిటీ పరిధిలో ఉన్నవారికి 2 సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. హంద్రీనీవా కాలువలు అభివృద్ధి చేసి 22 వేల ఎకరాలకు సాగునీరు అందించి రైతులను ఆదు కోవడం జరుగుతుందన్నారు. గాలి వీడు మండలంలో పనిచేసే రెవెన్యూ అధికారులం దరూ రైతులకు అందు బాటులో ఉండి శాశ్విత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతుందని ఈ ఎనిమిది నెలల కాలంలో ప్రజలు ఎటువంటి సమస్యలకు గురికాకుండా సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వానికి రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు సహాయ సహకా రాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డిడి సుస్మిత, తాసిల్దార్ భాగ్యలత, ఎంపీడీవో జవహర్ బాబు, నీటిపారుదల శాఖ అధికారులు,పాల్గొన్నారు.

రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర – జమ్మలమడుగు : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో జనవరి 30 మరియు 31వ తేదీ 2 రోజులు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మల మడుగు మున్సిపాలిటీకి సంబంధించిన త్రాగునీటి సరఫరా చేసే దొమ్మర నంద్యాల త్రాగునీటి ట్యాంకు శుభ్రం చేస్తున్నందున మరియు కొన్ని మరమ్మత్తు పనులు చేస్తున్నం దున ఈ నెల 30, 31 తేదీల్లో 2 రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపా రు. కావున ఈ నెల 29వ తేదీ చేసే నీటి సరఫరా లోనే మిగతా 2 రోజులకు సరిపడా నీటిని పట్టుకొని ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించు కోవాలని కమిషనర్ తెలిపారు. అత్యవసర రిత్యా మంచి నీటి వాటర్ ట్యాంకర్లు కావలసిన వారు మొబైల్ నెం. 8074269513 కు ఫోన్ చేసిన వారికి వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేశామన్నారు.

... ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి) పారిశుధ్య కార్మికుల జీవితాలతో యూనియన్ నాయ కులు చెలగాటమాడుతున్నారని, కొందరు కార్మికులు విధులకు హాజరవుతున్నా, వారికి హాజరు వేయడం లేదన్నారు. అదే విధంగా కార్మికులు వద్ద నుండి ప్రతినెల డబ్బులు వసూలు చేస్తున్నారని దీనిని అరికట్టాలని తెలిపారు. అనంతరం మరో వైస్ చైర్మన్ నూర్ అజాం మాట్లాడుతూ పట్టణంలో వీధి కుక్కల బెడద అధికమైందన్నారు. వయసు మీరిన వారు, పిల్లలు రోడ్లపై వెళ్తుంటే వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయన్నారు. కావున కుక్కలను నిర్మూలించే చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై చైర్ పర్సన్ మాట్లాడుతూ కౌన్సిల్ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహాయ సహకారాలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు శరవేగం గా జరుగుతున్నాయన్నారు. పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం నిరంత రం పనిచేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : మండల కేంద్రమైన పోరుమామిళ్లలోని శ్రీ శక్తి భవనంలో ఎంపీడీవో రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు తమ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. గౌరవ అధ్యక్షులుగా పోరుమామిళ్ల ఈవో రవిశంకర్ రెడ్డి, కొర్రపాటి పల్లె కార్యదర్శి ఆర్ సి ఓబులేసులను ఎన్నుకున్నారు. మం డల అధ్యక్షులుగా గంప వెంకట సుబ్బ య్య, ప్రధాన కార్యదర్శిగా నేతాజీ సుందర్ సుకుమార్, గౌరవ సలహాదారుగా రాజీవ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నారాయణ బాబు, కే రవి కిషోర్, మహిళా అధ్యక్షురాలుగా వెంకట లక్ష్మి, సరిత, కార్యదర్శులుగా అశోక్ కుమార్ రెడ్డి, శ్రవణ్‌కుమార్లను ఎన్నుకున్నారు.

విద్యలో రాణించాలంటే పోటీతత్వం అలవర్చుకోవాలి: మంత్రి

విశాలాంధ్ర-గాలివీడు : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యలో రాణించాలంటే పోటీ తత్వం అలవర్చుకోవాలని రాష్ట్ర క్రీడా, రవాణా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండిపల్లి నాగిరెడ్డి జ్ఞాపకార్థం ఏపీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ట్యాలెంట్ టెస్ట్ లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన గౌతమ్,రవిచంద్ర పాఠశాల విద్యార్థులను అభినందిస్తూ, మంత్రి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు విద్య ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల కోరిక మేరకు త్వరలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు క్రీడా ప్రాంగణానికి, టెన్నిస్ కోర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను గౌరవించిన కేంద్ర ప్రభుత్వం

విశాలాంధ్ర - ఖాజీపేట : కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో గల ఎన్డీఏ ప్రభుత్వం మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించి కేంద్ర ప్రభుత్వం మాదిగలను గౌరవించిందని కడప జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వెంకటేష్ ఖాజీపేట మండలం పత్తూరు మాదిగ వాడ గ్రామస్తులు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ఇది యావత్తు మాదిగ జాతికి దక్కిన గౌరవంగా బావిస్తు గ్రామంలో పండుగ వాతావరణంలో బాణసంచా కాలుస్తూ కేక్ కట్ చేసుకుని స్వీట్లు పంచిపెట్టి సంతోషాన్ని పంచుకున్నారు.

బస్సు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బద్వేలు : గత రెండు రోజుల క్రితం నెల్లూరు రోడ్డులోని మడకలవారిపల్లె సుదర్శన ఆశ్రమం వద్ద జరిగిన బస్సు..స్కూటర్ ప్రమాదంలో శ్రీనివాసపురం వద్ద పెట్రోల్ బంకులో పనిచేస్తూ ప్రమాదంలో గాయపడిన స్కూటర్ పైన వస్తున్న యువకుడు బద్వేలు శరత్ కుమార్ తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళ వారం మృతి చెందినట్లు సమాచారం. మృతుడు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సమయంలో ప్రమాదానికి కారణమైన కడప డిపోకు చెందిన హయ్యర్ బస్సు ఏపీ39 యుజీ 8250 యాజమాన్యం తో ప్రమాదానికి గురైన యువకునికి మెరుగైన వైద్యం కొరకు సంప్రదింపులు జరుపగా ఇప్పటివరకు స్పందించకపోవడంతో యువకుడు మృతి చెందినట్లు బంధువుల ఆరోపిస్తున్నారు.

మంత్రి మండిపల్లిని కలిసిన టిడిపి నాయకులు



విశాలాంధ్ర - ఒంటిమిట్ట : చెరగని చిరునవ్వు ఆయన సొంతం. నిత్య నూతనంగా తనదైన ఒక ప్రశాంత వదనం తో అందరికీ నేనున్నానని సదా భరోసానిచ్చే మా ప్రియతమ నాయకుడు రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నగారిని సోమవారం రాత్రి రాయచోటి పట్టణంలో మర్యాద పూర్వకంగా కలసి ఒంటి మిట్ట మండల సమస్యలపై వినతిపత్రం సమర్పించడం జరిగింది.

పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీల భారంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : పెంచిన భూముల రిజిస్ట్రేషన్ చార్జీల భారంపై పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు.మూలిగేనక్కపై తాటికాయ పడ్డట్టు అన్న చందంగా మళ్లీ రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలి, నిర్మాణ రంగంపై ప్రభావం పడుతుందన్నారు. ఎనిమిది నెలలనుంచి ప్రజలకు ప్రభుత్వం ఏ మేలు చేయకకుండా వారి పార్టీ నాయకుల స్వార్థమే ఆలోచిస్తున్నారన్నారు.ఎన్నికల సమయంలో రూ 14 లక్షల కోట్లును గత ప్రభుత్వం అప్పులు చేసిందని దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు రూ 6 లక్షల కోట్లు అప్పులు మాత్రమే తేలాయన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు,నేనేం చేయలేను ఇచ్చిన హామీలను అమలు చేయలేమని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడే స్వయంగా చెప్పుచున్నారంటే వారి చిత్తశుద్ధి అర్థమవుతోం దన్నారు. మెగా డిఎస్సీ పై చంద్ర బాబు నాయుడు మొదటి సంతకం చేశారని, ఆ మొదటి సంతకానికే దిక్కులేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరన్నారు. ముఖ్యంగా నిర్మాణ రంగాన్ని దృష్టిలో ఉంచుకుని భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచకుండా యధావిధిగా కొనసాగించాలని, ఇచ్చిన జిఓ ను వెనక్కి తీసుకునేలా పునరాలోచించాలని ప్రభుత్వానికి శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా : సీఐ

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : మద్యం సేవించి వాహనం నడిపితే 15 వేల రూపాయల వరకు జరిమానా విధిస్తామని ఒంటిమిట్ట సిఐ బాబు వాహన చోదకులకు హెచ్చరించారు మంగళవారం ఒంటి మిట్ట బస్టాండ్‌లో వాహన చోదకులకు ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడపకూడదు అన్నారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానా విధిస్తామన్నారు. అంతేగాక పద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ మొత్తంలో జరిమానా విధిస్తామన్నారు. ఫోన్ పే లో డబ్బులు పోతే 1930 సైబర్ క్రైమ్ 48 గంటల్లో ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎస్సై శివప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజు స్వామి ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు బి.నరసింహులు పేర్కొన్నారు. జమ్మల మడుగు పట్టణంలోని పుర వీధులలో ఊరేగింపు కార్య క్రమం ఘనంగా జరిగింది. నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఊరేగింపులో కార్యక్రమంలో ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకులు గురప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, రాజగోపాల్ పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి భాదితులకు వరం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి సహాయ నిధి భాదితులకు వరం అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్,కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి తనయులు విశాల్ రెడ్డి సాయివికాస్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం సహాయ నిధి నుండి వచ్చిన 50,000 రూపాయల చెక్ ను ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశంపార్టీ మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి చెక్ ను తీసుకుని చిట్వేల్ మండలం దేవమాచుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దొగ్గలపాడు గ్రామంలోని చెవ్వు వెంకట ఒడ్డి నివాసానికి వెళ్లి చెక్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల రఘునాధరెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, మహేంధర్ రెడ్డి, పిఎస్ వేణు,బాలు రామాంజులు, కాకర్ల నాగార్జున, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు,కాటూరి నరసింహులు,మాదాసు నరసింహులు,అకేపాటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతిగృహానికి యుసిఐఎల్ వితరణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వేముల సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహానికి మరమత్తులు, ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసే నిమిత్తం మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరికి రూ. 20 లక్షల చెక్కును యూసిఐఎల్ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూసిఐఎల్ జనరల్ మేనేజర్ ఎంఎస్ రావు, జనరల్ మేనేజర్ (మిల్) సుమన్ సర్కార్, డిజిఎం (అకౌంట్స్) బి. శ్రీకాంత్, చీఫ్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్, సీఎస్ఆర్ హెడ్ నవీన్ కుమార్ రెడ్డి, సిఎస్ఆర్ కోఆర్డినేటర్ గంగి రెడ్డి పాల్గొన్నారు.

నారా లోకేష్ కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర -ఒంటిమిట్ట : ఉండవల్లి లోకేష్ నివాసం . మంగళగిరి ప్రజలకోసం లోకేష్ “ప్రజాదర్బార్” లో రాష్ట్ర యువ నాయకుడు మానవ వనరుల శాఖ మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాజంపేట నియోజకవర్గం ఒంటి మిట్ట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం కలిశారు. రాష్ట్ర యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ గారికి ప్రభుత్వం వచ్చిన మొదటిసారిగా కలిసిన సందర్భంగా ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో నెలకొన్న భూ ఆక్రమణలు,అభివృద్ధి పై రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.మండలంలోని దాదాపు “ 1200 ఎకరా లు “ పేగా భూ ఆక్రమణ గత వైసీపీ నాయకులు ఆక్రమిం చుకున్నారని సర్వే నెంబర్లతో సహా ఒంటిమిట్ట మండలంలో భూ అక్రమాలు గురించి రిప్రజెంటేషన్ ద్వారా ఇవ్వడం జరిగింది. ఒంటిమిట్ట మండలం అన్ని గ్రామపంచాయతీలు కి నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో ఒంటిమిట్ట మండలాని నడిపించాలని కోరడం జరిగింది అందుకు సానుకూలంగా మంత్రి నారా లోకేష్ స్పందించారు. ప్రజా దర్బార్ లో పాల్గొన్న వారు ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి,మండల అధ్యక్షుడు జి మౌలాలి, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, సీనియర్ నాయకులు ఎస్వీ రమణ, సర్పంచ్ ప్రతినిధి బోడే వెంకటరమణ ,మీనిగ వెంకటరమణ, మటపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష,యూనిట్ ఇంచార్జ్ సీనియర్ నాయకులు పత్తి సుబ్బరాయుడు,రోశయ్య పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు దృష్టికి ఒంటిమిట్ట సమస్యలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : అమరావతిలో మంగళవారంసీఎం చంద్రబాబు నాయుడు కలిసిన ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు.ఒంటిమిట్టలో నెలకొన్న సమస్యలు సీఎం దృష్టికి తెలపడం జరిగింది.ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మనోభావాలు దెబ్బతినేలా మండల లో కార్యకర్తల పరిస్థితి. ఇందుకు నారాచంద్రబాబు నాయుడు స్పందిస్తూ త్వరలో మీకు న్యాయం జరిగేలా సరైన దిశా నిర్దేశం చేసే నాయకుని ప్రకటిస్తాం అని సానుకూలంగా నాయకులకు కార్యకర్తలకు ధైర్యం చెప్పడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారిని కలిసిన వారిలో ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు,సర్పంచ్ ప్రతినిధి బొడ్డే వెంకటరమణ పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక భావోద్వేగ వికాసాలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : మానసిక భావోద్వేగ వికాసానికి దోహదపడేందుకు ధ్యానం టానిక్ లా పనిచేస్తుందని వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం సైన్స్ బ్లాక్‌లోని సెమినార్ హాల్ లో విశాఖపట్నంలోని దివ్య బాబాజీ సుషుమ్న యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధ్యానం పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ మన మనస్సు ఆందోళన నుంచి విముక్తి పొంది ప్రశాంతతను ఇవ్వడంలో ధ్యానం సహకరిస్తుందన్నారు. ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి, కుల సచివులు ఆచార్య పి పద్మ, విశాఖపట్నంలోని దివ్య బాబాజీ సుషుమ్న యోగా ఫౌండేషన్ కార్యదర్శి ఆర్.శిరీష ధ్యానం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు.సుషుమ్నా క్రియ అనేది 4 రకాల ధ్యానాల కలయిక అని వివరించి అవగాహన కల్పించారు.

తగిన జాగ్రత్తలతో వాహనాలు నడపాలి

విశాలాంధ్ర -మైలవరం : తగిన జాగ్రత్తల తో డ్రైవర్లు వాహనాలను నడపాలని జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన మైలవరం లో సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి తో కలిసి ఆటోల ర్యాలీ నిర్వహించారు. సిఐ గోపాల్ రెడ్డి మాట్లాడు తూ రోడ్ భద్రత కార్యక్రమం లో భాగంగా ఆటో ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాంబాబు, స్టేషన్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -సుండుపల్లి : మండల పరిధి లోని గుండ్లపల్లి సంతమాదిపల్లి పంచాయతీల లో పశు సంవర్ధ క శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు, ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జిల్లా సహాయ సంచాలకులు కే విజయ కుమార్ పేర్కొన్నా రు. మండలంలోని సొంతంవారిపల్లి పంచా యతీలో గుండ్లపల్లి , సొంతంవారిపల్లి గ్రామాలలో మంగళ వారం పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి 48 పశువులకు ప్రథమ చికిత్స , 17 గర్భకోశా సమస్య గల పశువులకు, 8 పశువులకు కృత్రిమ గర్భధారణ, 11 పశువులకు సూలు పరీక్ష, 84 పశువులకు 26 దూడలకు 1276 గొర్రెలకు మేకలకు నట్టాలనివారణ మందులు, 260 గొర్రెలకు పారుడు వ్యాధికి వాక్సిన్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో డా కె. విజయ కుమార్ , డా రవి కుమార్ నారే రాయచోటి, సుండుపల్లి పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

తడి చెత్త నుండి వర్మి కంపోస్టు

విశాలాంధ్ర - మైలవరం : మండలంలోని వేపరాల మరియు దొమ్మర నంద్యాల గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి "చెత్త నుండి సంపద తయారీ కేంద్రం" ద్వారా వర్మి కంపోస్టు ను తయారు చేయడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి రామచంద్ర రెడ్డి మరియు డివిజన్ పంచాయతీ అధికా రిని తిమ్మక్క తెలిపారు. మంగళవారం ఉదయం దొమ్మర నంద్యాల మరియు వేపరాల గ్రామాలలోని తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు తయారు చేసి వాటిలో వానపాములను వర్మీ తొట్టిలో వదిలారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానపాముల ద్వారా గ్రామ పంచాయతీ నుండి వచ్చే తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు తయారుచేసి వాటిని రైతులకు అమ్మి, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామపంచాయతీ అవసరాలకు ఉపయోగిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జమ్మలమడుగు డివిజనల్ పంచాయతీ అధికారి తిమ్మ క్క, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి , వేపరాల దొమ్మర నంద్యాల సర్పంచులు, పాల్గొన్నారు.

.. కొంత మొత్తం ఇస్తేనే ఇన్సూరెన్స్

(మొదటి పేజీ తరువాయి) వ్యవసాయ శాఖ కూడా పంట కోత ప్రయోగాలు చేపట్టింది. ఇదే సమయంలో ఓ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు పొలాల వద్దకు వెళ్లి తమకు కొంత మొత్తం ముట్టజెబితే పంట దిగుబడి తక్కువగా నమోదు చేస్తామంటు తద్వారా బీమా అందుతుందని నమ్మబలుకు తున్నట్లు తెలిసిం ది. నిబంధనల మేరకు పొలంలోని 25 చదరపు అడుగుల వైశాల్యంలో అరకిలో నుంచి ముప్పాతిక కిలో దిగుబడి వచ్చిన సందర్భాల్లో మాత్రమే ఇన్సూరెన్స్ వర్తించే అవకాశం ఉంటుంది. అది కూడా ఐదేళ్ల పంట దిగుబడి సరాసరిని పరిగణలోకి తీసుకుంటారు. నిబంధనలు ఇలా ఉండగా కమలా పురం వ్యవసాయశాఖ సబ్ డివిజన్ పరిధిలో సంచరిస్తున్న సదరు ఇన్సూరెన్స్ ప్రతినిధులు వసూళ్లే లక్ష్యంగా దూకుడుగా వ్యవహరిస్తూ రైతులను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. తాము అడిగిన మొత్తాలు ఇస్తే పంట పొలాల్లోని 25 చదరపు అడుగుల విస్తీర్ణంలో కిలో నుండి ఒకటిన్నర కిలో దిగుబడి మాత్రమే వచ్చినట్లు నివేదికలు ఇస్తామని చెబుతుం డడంతో రైతులు అయోమయంలో పడ్డారు. ప్రకృతి వైపరీత్యాల తో పంటలు దెబ్బతిన్న సందర్భాల్లో తమను ఇన్సూరెన్స్ కంపెనీలు ఆదుకుంటాయని సహజంగా రైతులు ఆశించడం పరిపాటి. ఇన్సూరెన్స్ వర్తించేందుకు నిబంధనలు ఒకలాగా ఉండగా సదరు కంపెనీ ప్రతినిధులు మరోలా చెబుతుండడం కర్షకులను దగా చేసేందుకే నని పలువురు అభిప్రాయపడుతు న్నా రు. మండల పరిధిలోని వైకోడూరు గ్రామ పొలాలను సందర్శించిన సమయంలో ఓ రైతు వద్ద సదరు ప్రతినిధులు గ్రామం మొత్తంగా రూ. 1.50లక్షలు ముట్టజెబితే కిలో నుండి ఒకటిన్నర కిలో దిగుబడి ఉన్నట్లుగా నమోదు చేస్తామని ప్రతిపాదించడం మండల వ్యాప్తంగా చర్చకుదారితీసింది. ఈ విషయంపై ఆరా తీయగా వ్యవసాయశాఖకు ఎలాంటి సంబంధం లేదని తెలియవచ్చింది.

క్రీడలతో మానసిక ఉల్లాసం : మంత్రి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహ దపడతాయని రాష్ట్ర రవా ణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో మండల యువ నాయకులు షేక్ అరీఫుల్లా ఆధ్వర్యంలో బాస్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈనెల 28,29,30 తేదీలు మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, చక్రాయపేట, మండలా లలోని క్రీడాకారులు పాల్గొంటు న్నారని ఈ పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే క్రీడలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. బాస్ వాలీబాల్ టోర్నమెంట్ లో మొదటి బహుమతిగా 25000, రెండవ బహుమతి 15000, మూడవ బహుమతి 7000 విజేతలకు ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఈ టోర్నమెంట్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నమెంట్ను విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు.

అన్నమయ్య జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

మంత్రి రాంప్రసాద్ రెడ్డిని సన్మానించిన పార్లమెంటు అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర - రాజంపేట: గత వైసిపి ప్రభుత్వ హయాంలో అన్న మయ్య జిల్లా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని రాజంపేట పార్లమెంట్ అధ్య క్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. మంగళవారం రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డిని మండిపల్లి క్యాంప్ కార్యాలయం నందు మర్యాా పూర్వకంగా కలిసి అన్నమయ్య జిల్లా అభివృద్ధి పై ప్రత్యేకంగా చర్చించారు. ప్రధానంగా యువతకు ఉద్యో గ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలను నెలకొల్పి యువత భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని కోరారు. రాయచోటి, మదనపల్లి నియోజకవర్గాలతో పాటు రాజంపేట అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాల న్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా అభివృద్ధితో పాటు పలు అంశాలపై చర్చిం చారు. కార్యక్రమంలో భాగంగా రవాణా, యువజన క్రీడా శాఖ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మరియు పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజును టిడిపి శ్రేణులు ఘనంగా గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షులు బాసయ్య నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షులు గొల్లపూడి శివ నారాయణ, తెలుగు యువత నాయకులు పరశురాం టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పోలీసు వాహనాల నిర్వహణ గౌరవం పెంచేలా ఉండాలి

డ్రైవర్ల అవగాహన కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు

విశాలాంధ్ర -కడప : పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెంచే విధంగా పోలీసుల వాహనాల నిర్వహణ ఉండేలా డ్రైవర్లు మరింత క్రమశిక్షణతో విధి నిర్వహణ చేయాలని జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) కె.ప్రకా ష్ బాబు సూచించారు. జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మొబిలైజేషన్లో భాగంగా ఎం.టి. విభాగ పోలీసు వాహనాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) క్ర.ప్రకాష్ బాబు మాట్లాడుతూ.. డ్రైవర్లందరూ లైసెన్స్ కలిగి ఉండాలని, పోలీస్ శాఖ గౌరవం మీ చేతుల్లో ఉందనే విషయం గుర్తుంచుకుని, క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు. అతి వేగంతో వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ వాహనాన్ని తమ స్వంత వాహనం లాగా చూసుకుంటూ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వాహనం లోపల, బయట పరిశుభ్రమైన వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలని, పోలీస్ శాఖ క్రమశిక్షణ ప్రతిబింబించేలా చూడాలన్నా రు. ఘటనా స్థలానికి వెళ్లే సమయంలో, ఎస్కార్ట్, నేర పరిశోధన ప్రాంతాలకు వెళ్లే సమయంలోనూ వాహన సామర్థ్యానికి అనుగుణంగా వాహనాలను నడపాలని, నిర్దేశించిన వేగం మించకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, ఎం.టి విభాగ ఆర్.ఐ వీరేష్, ట్రాఫిక్ సి.ఐ జావేద్, ఎం.వి.ఐ ప్రసాద్, మహీంద్రా ఆటోమొబైల్స్ కంపెనీ సిబ్బంది, పోలీస్ వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

చిరస్మరణీయం అంతటి నరసింహ రచనలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రముఖ కవి, రచి యిత, సామాజికవేత్త స్వర్గీయ అంతటి నరసింహులు రచించిన రచనలు, సేవలు చిరస్మరణీయం అని పలువురు కవులు, రచయితలు కొనియా డారు. మం గళ వారం ఉదయం శ్రీలక్ష్మీనరసింహ కళ్యాణ మంట పంలో అంతటి నరసింహులు కుటుం బీకుల అధ్వర్యం లో జరిగిన శత జయంతి వేడుకలలో పాల్గొని మాట్లా డారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. శత జయంతి వేడుక లలో కవులు, రచయితలు, మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్, డాక్టర్ శ్రీమతి కోడూరి సుమన, ముఖ్య అతిథిగా శ్రీకాకుళం జిల్లా పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష, మన్నెం రామమోహన్,మలిశెట్టి మురళీధర్ గౌడ్, రాహుల్, సారంగు, మాధవయ్య, యర్రతోట ఆంజనే యులు, తదితరులు పాల్గొని అంతటి నరసిం హులు రచించిన రచయితలను, సేవలను కొనియాడారు.

కొత్త కోణంలో రాచరికం సినిమా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాచరికం సినిమా కొత్త కోణంలో రాయలసీమ ఇతివృత్తాంతంగా మహిళా శక్తిని తెలియజేసే సన్నివేశంతో తీశామని యూనిట్ ప్రొడ్యూసర్ ఈశ్వర్, డైరక్టర్ సురేష్ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమకు చెందిన అనంతపురం జిల్లా లో ఒక సంఘటనను తీసుకుని మహిళా శక్తిని సినిమాలో చూపించామని పేర్కొన్నారు. హీరోయిన్ అప్సర రాణి మాట్లాడుతూ తొలిసారి కడపకు వచ్చామని చెప్పారు. దర్గా కు వెళ్లి ప్రార్థనలు చేశామని పేర్కొన్నారు. ఇది నా తొలి సినిమా అన్నారు. ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు వస్తోందని చెప్పారు. ఆదరించాలని కోరారు. హీరో జయ శంకర్ మాట్లాడుతూ రాచరికం టీం ప్రమోషన్ కోసం వచ్చామని తెలిపారు. ఒక రోజు కడపలో స్టే చేస్తున్నామని చెప్పారు. రాయలసీమ నేపథ్యంలో తీసిన సినిమా ఇది అన్నారు. ఇప్పటి వరకు ఎవరూ చూపానీ ఇతివృత్తం తో తీశారన్నారు.బడ్జెట్ ఎక్కువ చాలా రిస్క్ తీసుకున్నామని తెలిపారు. వరుణ్ సందేశ్ నటన చాలా గొప్పగా చూస్తారని చెప్పారు.కొత్త కోణంలో ఉంటుందని పేర్కొన్నారు.యాక్షన్ మూవీ కాదు, మహిళ ప్రధాన పాత్రతో కథనం నడుస్తుందని చెప్పారు.

ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఆసు పత్రి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన సమావేశానికి బద్వేల్ నియోజకవర్గం ఎంఎల్ఏ డాక్టర్ సుధా మంగళవారం హాజరయ్యారు. పోరుమామిళ్ల ఆసుపత్రి డిడిఓ వెంకట నాగేంద్రతో, డాక్టర్లతో ఆసుపత్రికి కావాల్సిన రిక్వైర్మెంట్స్ గురించి, డాక్టర్లు, ఓపి, ఆసుపత్రి పనితీరు గురించి చర్చించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీకి సంబంధించి మినిట్స్ బుక్ పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎంఎల్ఏ సుధా మాట్లాడుతూ మరోసారి ఆసుపత్రిని విజిట్ చేసి అన్ని రిక్వైర్మెంట్స్ క్షుణ్ణంగా పరిశీలిస్తాం అన్నారు. పోరుమామిళ్ల, బద్వేల్ ఆసుపత్రులను అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నిస్తాం అన్నారు. డిసి హెచ్ఎస్ తో కూడా చర్చిస్తాం అన్నారు. ఆసుపత్రి పట్ల, కొంత మంది డాక్టర్ల పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని, డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని విలేకర్లు ఎంఎల్ఏ దృష్టికి తీసుకు పోగా సమాధానం చెప్పకుండా ఎంఎల్ఏ దాటవేశారు. కాలం చెల్లిన మందుల ప్రస్తావన రాగా ఫార్మసీ గదిని పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిడిఓ నాగేంద్ర, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, వైసిపి మండల ప్రెసిడెంట్ సిఎం బాషా, రంగ సముద్రం పంచాయితీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, టేకూరుపేట సర్పంచ్ రమణారెడ్డి, ప్రణీత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీలేరు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మీటింగ్‌కు స్పందన

విశాలాంధ్ర- పీలేరు :పీలేరులో ఎమ్మార్వో అధ్యక్షతన జనవరి 10వ తేదీన జరిగిన విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీలో ప్రజా సంఘాలు, ప్రజలు అనేక సమస్యలను లేవనెత్తారు. ఇందులో భాగంగా పీలేరులో ప్రతి మంగళవారం జరుగు సంతలో రైతులకు వ్యాపారస్తులకు ప్రజలకు అందుబాటులో నీరు ఉంచాలని ప్రస్తావించారు. ఈ సమావేశం అనంతరం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులైన బోధి షావలి పీలేరు పంచాయతీ ఈవో గురు మోహన్ ను సంప్రదించి త్వరగా దిగిన ఈ సమస్యను పరిష్కరించాలని కోరడమైనది. ఇందులో భాగంగా పంచాయతీ ఈవో గురు మోహన్ వెంటనే స్పందించి సంతలో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని జెసిబి తో శుభ్రపరచడంతోపాటు సంత జరుగు రోజు వచ్చే ప్రజల సౌకర్యార్థం మట్టి కుండలను ఉంచి నీటి సౌకర్యాన్ని కల్పించారు.

సైబర్ క్రైమ్ మోసాల పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు ఎస్‌జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సైబర్ క్రైమ్ మోసాల పై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ యం.సుధాకర్ రెడ్డి అధ్యక్షతన మరియు పీలేరు సీఐ యుగంధర్ ,ఎస్ ఐ.బాలకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.. సీఐ యుగంధర్ మాట్లాడుతూ సోషియల్ మీడియా ద్వారా పెట్టుబడులపై ఆకర్షితులను చేస్తూ వాట్సాప్, టెలిగ్రాం,ఇంస్టాగ్రామ్ లింక్ ద్వారా మోసాగిస్తున్నారని అలాంటి వాటి పై అవగాహన కలిగి మోసపోకూడదని తెలిపారు.అలాగే ఎస్ ఐ. బాలకృష్ణ మాట్లాడుతూ ఆన్లైన్ గేమ్స్ ,లోన్ ఆప్ లకు ముఖ్యంగా విధ్యార్థులు ఎక్కువ గా బానిసలు అవుతున్నారని వాటి వినియోగం తగ్గించి ఆర్థిక భారం పడకుండా చూసుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త నంబర్స్ ద్వారా వచ్చే స్పామ్ కాల్స్ మాట్లాడకూడదన్నారు. అలా మోసాలు జరిగితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరమణయ్య, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణదేవరాయల జయంతి

విశాలాంధ్ర-వేంపల్లి:వేంపల్లెలో శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతి సందర్భంగా భాజపా నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సమావేశంలోభాజాపా జిలా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ స్వతహాగా కన్నడిగుడు అయిన శ్రీ కృష్ణదేవరాయలు దేశ బాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన మహనీయుడు అని అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, భాజపా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, చరణ్ రంగారెడ్డి, ప్రసాద్, సూరి తదితరులు పాల్గొన్నారు.

సాధికారిక సర్వేలో మార్పులు చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లి: కూటమిప్రభుత్వం మంజూరు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్న లబ్ధిదారులకు చంద్రన్న సాధికారిక సర్వే ఇబ్బందిగా ఉందని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రసాదరావు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఇంటింటికి సర్వే జరిపి కుటుంబ సభ్యులకు ఐడి నెంబర్లో కేటాయించారని అయితే ఆ తర్వాత కాలంలో ఆ కుటుంబంలోని సభ్యులు పెళ్లిళ్లు చేసుకొని వేర్వేరు ప్రాంతాల్లో కాపురాలు ఉంటున్నారన్నారు.పిల్లలు వెళ్లిపోయిన తర్వాత రేషన్ కార్డులో భార్యాభర్త ఇద్దరే ఉన్నా పథకానికి అప్లై చేసుకున్నప్పుడు సాధికారక సర్వేలోని కుటుంబ సభ్యుల ఆదాయం చూపుతుండడంతో వారి దరఖాస్తులను ఆమోదించకుండా వెనక్కి పంపుతున్నారని తెలిపారు.అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు అయ్యేలా చూడాలని సాధికారక సర్వేలోని ఇతర కుటుంబ సభ్యుల వివరాలు తొలగించడానికి అవకాశం ఇవ్వాలన్నారు.

తొండూరులో రంగోళి ద్వారా చిత్రప్రదర్శన

విశాలాంధ్ర-తొండూరు:తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళ వారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఆరిపుల్లా గారు తన సిబ్బంది రంగోలి ద్వారా క్షయ ముక్తి భారత్, అవయవదానం, తల్లిప్రాముఖ్యత, భేటీ బచావో,భేటీ పడావో చిత్రాలను ప్రదర్శించారు. అంబేద్కర్ గురుకులం ఇంట ర్మీడియట్ విద్యార్థినులకు డాక్టర్ ఆరిఫుల్లా ఆధ్వర్యంలో రంగోలి ద్వారా వేసిన్ చిత్రాలను ప్రదర్శించి ఎయిడ్స్,క్షయ వ్యాధులు వచ్చే విధానం, నివారణ చర్యలు.అందుబాటులో ఉన్న చికిత్స ,అవయ దానం,తల్లిపాల ప్రాముఖ్యత గురించి, లింగ వివక్షత నివారణ చర్యలు గురించి ప్రదర్శిం చిన చిత్రాల ద్వారా వివరించారు. డాక్టర్ మాట్లాడుతూ సిబ్బంది ద్వారా వేసిన చిత్రాల ద్వార వ్యాధుల నిర్మూలనపై అవగాహన, తల్లిపాల ప్రాముఖ్యత,భేటీ బచావో - భేటీ పడావో,అవవయధానం గురించి అవగాహన సఫలం అయిందని, విద్యార్థినిలు నిజ జీవితంలో పాటించి ఇతరులకు తెలియ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రేష్మా, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, సూపర్వైజర్ శశికళ,ఉపాధ్యాయునిలు హాస్టల్ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణ, పట్టుదల విజయానికి సోపానాలు

విశాలాంధ్ర-మదనపల్లె : క్రమశిక్షణ, పట్టుదల విజయానికి సోపానాలని మదనపల్లె మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సి.రామలింగారెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం రామ తులసమ్మ కన్వెన్షన్ సెంటర్ నందు శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల ఫేర్వెల్ పార్టీ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వారితోపాటు విజయభారతి విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు, జ్ఞానోదయ హైస్కూల్ కరస్పాండెంట్ కామకోటి ప్రసాదరావు, సెవెన్ హిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ రఘునాథ్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి, విజేత శంకర్ యాదవ్, పురుషోత్తం, ప్రణీత్ రెడ్డి, గాయత్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శంకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమన్నారు.కావున విద్యార్థులు చెడుసహవాసాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. అధ్యాపకులు చెప్పిన పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ కె.నిర్మల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. కళాశాల విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలలో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ధనుంజయ రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ నరసింహులు, ఏ.ఓ ఆనంద రెడ్డి, అధ్యాపకులు, అధ్యా పకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కొబ్బరి సాగుపై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - కలికిరి :స్థానిక మండల కేంద్రంలో మంగళ వారం కృషి విజ్ఞాన కేంద్రంలోకొబ్బరి సాగు, కొబ్బరి చెట్లు ఎక్కే సైకిల్ పై ఏడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే మంజుల మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆరు రోజులపాటు కొబ్బరి సాగు రకాలు ఎరువుల యాజమాన్యం పురుగులు తెగుళ్ల యాజమాన్యం కొబ్బరి పోషక విలువలు, కొబ్బరి సాగులో ఖర్చు మార్కెట్ డిమాండ్ గురించి రోజువారీగా తరగతులు నిర్వహిస్తామన్నారు, అదేవిధంగా కొబ్బరి సైకిల్ ఎక్కడంలో శిక్షణ ఇవ్వటానికి కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు తరఫున వచ్చిన మాస్టర్ ట్రైనర్స్ కే రఘు, కే శ్రీను సైకిల్ వాడకంలో ఏదైనా ఇబ్బంది ఏర్పడితే ఇన్సూరెన్స్ కవరేజ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ శ్రీనివాసులు, డాక్టర్ వై పేరు సాహెబ్, డాక్టర్ యస్. సోమశేఖర్ బాబు, డాక్టర్ కే నవీన, డాక్టర్ కే మాధురి, రైతులు పాల్గొన్నారు.

కోరుకున్న భక్తులకు కొంగుబంగారం ఎల్లమ్మ తల్లి దేవత

విశాలాంధ్ర- కలికిరి :స్థానిక మండల కేంద్రంలో మంగళవారం ఎల్లమ్మ దేవాలయ ధర్మకర్తలు రెడ్డి వారి అశోక్ కుమార్ రెడ్డి ఆయన సతీమణి, రెడ్డి వారి మధుసూదన్ రెడ్డి ఆయన సతీమణి,రెడ్డి వారి యోగేష్ కుమార్ రెడ్డి ఆయన సతీమణి,రెడ్డి వారి వెంకటరెడ్డి ఆయన సతీమణుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవతకు చండీ యాగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చండీ యాగ కార్యక్రమంలో అనంతపురం శివకోటి మహాలక్ష్మి పీఠం అప్ప స్వామి గురువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువులు అప్ప స్వామి మాట్లాడుతూ గత ఏడాది కలికిరిలో శ్రీ సోమేశ్వర స్వామి పార్వతి అమ్మవారి ఆలయంలో జరిగిన చండీ హోమానికి వచ్చినట్లు తెలిపారు. ఎల్లమ్మ దేవతకు అభిషేకాలు, పూజలు చేసి, చండి యాగ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన యువకుడు మృతి

విశాలాంధ్ర-మదనపల్లె : ఆత్మహత్యకు యత్నించిన యువకుడు మృతి చెందినట్లు ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు. తెలిపారు. కురబలకోట మండలం, కనసానివారిపల్లికి చెందిన రామచంద్ర, రెడ్డెమ్మ దంపతుల కుమారుడు రవి(23) ఇంటి కోసం సోమవారం జరిగిన ఘర్షణలో తన తల్లిని దూషించడంతో మనస్తాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంగతి తెలిసిందే. తిరుపతి రుయా లో చికిత్స పొందుతున్న రవి పరిస్థితి విషమించడంతో మంగళవారంమృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

స్కౌట్ మాస్టర్ రవీంద్ర రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-మదనపల్లె: వాల్మీకిపురం పి.వి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లిభగత్ సింగ్ స్కౌట్ ట్రూప్‌లి తరపున ముగ్గురు స్కౌట్ విద్యార్థులు సి.ధనుష్, కె.హర్షవర్ధన్, ఎం.రితిన్ నాయక్ లు రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని, కలెక్టర్ శ్రీధర్ చామకూరి నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని పాఠశాల ఇంచార్జి హెచ్.ఎం. వెంకట రమణప్ప అన్నారు.ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ సేవా పురస్కారం అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. రాజ్య పురస్కార్, రాష్ట్రపతి పురస్కార్ కి స్కౌట్ విద్యార్థులను సిద్ధం చేయ టమే తన ముందున్న లక్ష్యమన్నారు. స్కౌట్ విద్యార్థులను, స్కౌట్ మాస్టర్ రవీంద్ర రెడ్డిని ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసుమతి, పురుషోత్తం, సి.నాగరాజ, చంగయ్య, నాగేశ్వర, చంద్రశేఖర్, ఎం. నాగరాజ, శంకర, ఖదీర్ బాషా, ఉషాకుమారి, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

జీవనం కోసం ఆవిష్కరణ పరిష్కారాలలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్ కళాశాల విద్యార్థులు కుప్పంలోని అగస్త్య క్రియేటివిటీ క్యాంపస్‌లో జరిగిన స్థిరమైన జీవనం కోసం ఆవిష్కరణ పరిష్కారాలు అనే థీమ్‌పై కేంద్రీకృతమైన వినూత్న కార్యక్రమం అన్వేషణ 2024-25లో తమ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్సు విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు బి. భాస్కర్, బి. విద్యాశ్రీ ల సహాయ సహకారంతో విద్యార్థులు చేసిన ప్రాజెక్టులకు నగదు బహుమతులు పొందినట్లు తెలిపారు. బి.టెక్ రెండవ,మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డేటా సైన్స్ చదవుతున్న సి. బాలాజీ, డి. చందు లకు వారు చేసిన ప్రాజెక్ట్ కు రూ.8,000 నగదు బహుమతి లభించిందని, ఎస్. నౌషాద్, పి. మనోజ్ కుమార్, ఎం.యువజ్యోతి, ఎ.శ్రావ్య, ఎం.సాయి జస్వంత్, కె.సాయి బాలాజీలకు కన్సోలేషన్ బహుమతులను అందజేసినట్లు తెలిపారు.అసిస్టెంట్ ప్రొఫెసర్లు బి. భాస్కర్, బి. విద్యాశ్రీలకు ప్రశంసా అవార్డులను అందజేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను, గైడ్‌లుగా వ్యవహరించిన అధ్యాపకులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ అధ్యాపక బృందం తదితరులు అభినందనలు తెలియజేసారు.

గుర్రంకొండ హౌస్ ఫర్డ్ చైర్మన్ నక్క గోపి జనసేన పార్టీలో చేరిక

విశాలాంధ్ర-మదనపల్లి : మాజీ మండల అధ్యక్షులు నక్క సిద్దులు కుమారుడు నక్క గోపి గుర్రంకొండ హౌస్ ఫర్డ్ చైర్మన్, వైసీపీ నుంచి జనసేన పార్టీలో ప్రధాన కార్యదర్శి నాగబాబు సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బెజవాడ దినేష్ పిలుపుమేరకు పార్టీలో చేరినట్లు తెలిపారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అలాంటి పార్టీలో చేరడం చాలా సంతోషదాయకంగా ఉందన్నారు. పార్టీ కోసం నియోజకవర్గ అభివృద్ధితో పాటు జిల్లాలో తన వంతు సహకరాలు అందిస్తానని తెలిపారు.

30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి

ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయు పెన్షనర్లకు వెంటనే 30శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.శ్యాం సుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పురపాలక పరిధిలోని ఉన్నత పాఠశాలలను సందర్శించి సమస్యల గురించి ఉపాధ్యా యులతో చర్చించారు. ఈ సంధర్భంగా రామేశ్వరం పురపాలక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ జూలు 2023 నుంచే 12వ పీఆర్సీ అమలు కావాల్సి ఉండగా ఏడాదిన్నర గడిచినా పీఆర్సీ కమీషన్ కార్యాచరణను ప్రారంభించలేదన్నారు. 12వ పీఆర్సీ అమలులో జాప్యం జరిగే అవకాశం ఉందని కావున వెంటనే ముఖ్య మంత్రి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 30శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ శాఖ కార్యదర్శి కొండారెడ్డి, జిల్లా కౌన్సిలర్లు మోహన్ రెడ్డి, బాబుల్ రెడ్డి, రామకృష్ణ, ఉదయభాస్కర్, దామోదర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి :కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తిగత విమర్శలను ఆపి ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టాలని ప్రొద్దుటూరు కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ ప్రొదుటూరులో టీడీపీ, వైసీపీ రహస్య మిత్రులను, ప్రొద్దుటూరులో ప్రజా సమస్యలు పరిష్కరించకుండా వ్యక్తిగత విమర్శలు చేసుకుంటూ ప్రజలు విసిగిస్తున్నారన్నారు. ప్రొద్దుటూరులో మంచి నీటి, పారిశుధ్య సమస్య, దోమల బెడద, ఇరుకైన రోడ్లు, ట్రాఫిక్ సమస్య, ఇళ్ల పట్టాల సమస్యలు ఇలా ఎన్నో సమస్యలున్నా దీని గురించి మాట్లాడరన్నారు. దాదాపుగా 160కోట్లతో డ్రైనేజీ ఆధునీకరణ వర్కు ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినా టీడీపీ, వైసీపీ నేతల పనులు సాఫిగా జరుగుతున్నాయన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు:ఆరోగ్య శాఖాధికారి డా.శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సబ్ డిస్ట్రిక్ లెవెల్ అడ్వైజరి కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటి చైర్మెన్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. ఆడబిడ్డను రక్షించాలంటే లింగ నిర్ధారణ జరగకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డా.ఆనంద్ బాబు, గైనకాలజిస్ట్ డా.శ్రీవాణి, డా.ఇళయా రాణి, అర్బన్ వైద్యాధికారులు డా.మౌనిక, డా.హిమబిందు, డా.భరత్, డా.ఆలీం, డా.పద్మిని, డా.మోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, శోభారాణి, కమిటీ సభ్యులు శ్రీదేవి, దేవదాసు, సూపర్ వైజర్ జయమ్మ, సీఓలు సుబ్బారెడ్డి, నాగజ్యోతి పాల్గొన్నారు.

సాగర్ రక్షిత వాటర్ ప్రతి గ్రామానికి అందాలి :జడ్పీ సీఈవో ఓబులమ్మ

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రంలో ఉన్న బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ నుండి సి పి డబ్ల్యూ వాటర్ ను ప్రతి గ్రామానికి రక్షిత మంచినీరు అందించాలని గ్రామాలలో పారిశుద్ధం లోపించకుండా పైపులైన్ లీకేజీ పనులు పారిశుద్ధం పనులు పై రాబోయే వేసవిని ఉద్దేశించి ప్రణాళికలను సిద్ధం చేయాలని జడ్పీ సీఈవో ఓబులమ్మ పేర్కొన్నారు. మంగళవారం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ లో ఉన్న సి పిడబ్ల్యూ పంపింగ్ పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బ్రహ్మ సాగర్ నుండి రక్షిత మంచినీరు ప్రస్తుతం 46 గ్రామాలకు వెళుతున్నాయని ప్రతి గ్రామానికి రక్షిత మంచినీరు చేరవేయాలని ఆ గ్రామ ప్రజలకు వాటర్ పై ప్రజలతో అధికారులు చర్చించాలని నీటిని సద్విని యోగం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధం పైపు లీకేజీ పనులు వంటి పనులను వేగవంతం చేయాలని రాబోయే వేసవిని ఉద్దేశించి అధికారులతో పత్రిక విలేకరులతో వేసవిలో నీటి సమస్య ఉండే గ్రామాలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో నీటి సమస్యలు పై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారుల ఆదేశాలతోనే మండలంలో పర్యటిం చిన జరిగిందని ఆయన తెలిపారు. బ్రహ్మంగారి మహాశివరాత్రి బ్రహ్మంగారి ఆరాధన గురు పూజ మహోత్సవాలు భక్తు మంచినీటి సమస్యలు ప్రత్యేకంగా దృష్టి పెడతామని ఆయన తెలిపారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకున్నారు వారికి ప్రత్యేకంగా ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ప్రత్యేక స్వాగతం పలికి తీర్థప్రసా దాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ రుద్రశ్వర్ గౌడ్ ఎంపీడీవో, వెంగముని రెడ్డి జిల్లా వాటర్ టెక్నికల్ అధికారి కిరణ్ కుమార్, బ్రహ్మంగారిమఠం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్ వాటర్ కాంట్రాక్టర్ చిలమలనారాయణ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్లతో ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రతి అధికారి కృషి చేయాలి :ఎమ్మెల్యే డా.దాసరి సుధ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ళలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా బద్వేల్ శాసన సభ్యురాలు డా.దాసరి హాజరయ్యారు. ముందుగా శాఖల వారీగా అధికారులు తమ శాఖలు పరిధిలో జరుగుతున్న శాఖాపరమైన పనులు గురుంచి వివరించారు. తర్వాత ఎమ్మెల్యే శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు గురుంచి ఆరా తీశారు. శాఖల వారీగా ప్రజా ఫిర్యాదుల గురుంచి సమీక్ష చేశారు. రాబోవు వేసవి కాలం లో ఎక్కడ కూడా తాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. రెవిన్యూ సదస్సులో భాగంగా గ్రామాల వారీగా రెవెన్యూ శాఖ కు ఎన్ని పిర్యాదులు వచ్చాయి వాటి పరిష్కారం ఎంత వరకు వచ్చింది అని ప్రతి అర్జిదారుడు సమస్య ను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి బాషా, జడ్.పి.టి.సి ముత్యాల ప్రసాద్,వైస్ యం.పి.పి రాజశేఖర్,సర్పంచ్ లు చిత్తా రవిప్రకాష్ రెడ్డి, రమణా రెడ్డి, వీరభద్రయ్య,వివిధ పంచాయతీ సర్పంచులు, యం.పి.టి.సి లు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యపై ఎంపీజే ఆధ్వర్యంలో డీఎస్పీకి వినతిపత్రం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పుతి భావణకు మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎం.డీ అయూబ్ ఖాన్ సభ్యులతో కలిసి పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై వినతిపత్రం అందించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని మరియు సిగ్నల్ పడినప్పుడు కూడ వెహికల్స్ వెల్లం వలన తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. అలాగే యువత రాత్రి సమయంలో బైక్ రైడింగ్ చేస్తూ కేకలు, అరుపులతో వీధి వాసులకు భయభ్రాంతులు చేస్తున్నారన్నారు. ఉదయం పూటపాత బస్టాండ్ దగ్గర దూర ప్రాంతాల నుంచి వచ్చిన బస్సులు, ఆటోలు ఒకరి తర్వాత ఒకరు వచ్చి అడ్డుదిడ్డంగా ఆటోలు ఒకరి తర్వాత ఒకరు వచ్చి ట్రాఫిక్ స్థంబించడం చేస్తున్నారన్నారు. కాబట్టి డీఎస్పీ వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీజే నాయకులు కోకారు. ఈ విషయాన్ని విన్న డీఎస్పీ భావన సానుకూలంగా స్పందించి పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, ఉపాధ్యక్షులు నజీర్ ఆహ్మద్, సభ్యులు ముక్తియార్, అల్లాబకాష్, కమాల్ బాషా, పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ బోగాఆంజనేయ స్వామి ఉత్సవాలకు సుగవాసికి ఆహ్వానం

విశాలాంధ్ర- నందలూరు : మండలంలోని నూకినేనిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని కుంపిణీపురం శ్రీ భోగాంజనేయ స్వామి ఉత్సవాలకు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యంను ఉత్సవాల నిర్వాహకులు మంగళవారం ఆహ్వానించారు.

మాత శిశు మరణాలు తగ్గించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మాతా శిశు మరణాలు తగ్గించాలని అన్నమయ్య జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి పేర్కొన్నారు. నీతి ఆయోగ్ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిది, లోని లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 75 అంగన్వాడి కేంద్రాల్లో కార్యకర్తలకు పోషణ ట్రాకర్ బాల సంజీవిని యాప్‌లో నమోదు చేయవలసిన ఇండికేటర్స్ శాతం తక్కువ ఉందని దీనిని వంద శాతానికి పెంచాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో పనితీరు మెరుగుపరచుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న ప్రతిదీ యాప్‌లో పొందు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య, సిడిపిఓ పద్మావతి, నీతి అయోగ్ అధికారి వెంకటరామిరెడ్డి, అంగన్వాడీ పర్యవేక్షకులు దాదిబి, తులసమ్మ, లతా తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శరణ్ కుమార్ ఎన్నిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అఖిల భారతీయ విధ్యార్థి పరిషత్(ఏబీవీపి) విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు నగరంలో జరిగిన 43వ రాష్ట్ర మహా సభలలో భాగంగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన శరణ్ కుమార్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జునకు రాష్ట్ర శాఖకి, జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయ సమస్యలు పరిష్కరించే విధంగా కూడ కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర స్థాయి బాధ్యత రావడంతో నగరంలోని కార్యకర్తలు ప్రొద్దుటూరు నగర కార్యదర్శి శివనారాయణ, వెంకటేష్, సోహేల్, శ్రవన్, నితిన్, సుదర్శన్, సునీల్, సంతోష్, భరత్, హేమంత్, అభినయ్, సప్తగిరి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

గత ప్రభుత్వంలో దోపిడి రాజ్యమేలింది-టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గత వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వంలో ప్రొద్దుటూరులో దోపిడికి దారి తెరిచి రాజ్యమేలిన సంగతి ప్రొద్దుటూరు ప్రజలందరికి తెలుసు అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తేదేపా నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, వంగనూరు మురళీధర్ రెడ్డి, వద్దీ బాలుడు, దస్తగిరి, రామ్మోహన్‌లు పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా ఈవి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉండగా ప్రొద్దుటూరులో ఆర్‌బీకే పేరుతో పంచాయతీలో బెట్టింగులు, ఉద్యోగాలు ఇప్పిస్తాం అంటూ ప్రజల సొమ్ము దోపిడి చేసిన సంగతి అందరికి తెలిసిందే అన్నారు. నాకు ఎమ్మెల్యే వరదకు కొండారెడ్డి మధ్య ఎలాంటి వైశమ్యాలు లేవని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి, అక్రమాలు కరపత్రాల ద్వారా త్వరలో విడుదల చేస్తాం అని అన్నారు. కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకుల మాటలు దొంగే దొంగ అని అరచినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. వద్దీ బాలుడు మాట్లాడుతూ తనకు ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలలో సంబంధం లేదని, చిల్లర రాజకీయాలు వద్దు వ్యక్తిగత విషయాలు వద్దని అన్నారు. పగిడాల దస్తగిరి మాట్లాడుతూ మా నాయకుల మీద నిందారోపణలు చేశారని, ప్రజా సమస్యలపై పోరాడాలని అన్నారు. ఆర్డీఓ అధికారి గురించి ఎందుకు మాట్లాడరు అని అన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
మంజుల రాజు (రుణగ్రహీత), మంజుల చిన్నక్క (సహ-రుణగ్రహీత) HL0000000154755	12-డిసెంబరు-24 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 09-డిసెంబరు-24 నాటికి రూ.784767/-	ఎస్.నం.381/3-ఎ, డి.నం.2/119, అంజనపురం గ్రామం, గుడ్డం చెరువు, గ్రామ పంచాయతీ, గుడ్డంచెరువు గ్రామ పొలం, జమ్మలమడుగు(ఎం), వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్, 516434, కొలత: 0.03 సెంట్లు 0.03 ఎస్‌బి.లింకులు లేదా 133.33 చదరపు గజాలు. హద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు : ఇతరుల

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 29.01.2025
ప్రదేశము: కడప

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

మౌలిక వసతులకు ప్రాధాన్యత: మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి: చిన్నమండెం మండలం, నాగిరెడ్డి కాలనీలో 32 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ, నూతన బోరును మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భం గా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు చేయడం జరుగుతుం దన్నారు. నాగిరెడ్డికాలనీ లో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ మంత్రి చేశారు. కాంట్రాక్టర్లు సిమెంటు రోడ్ల నిర్మాణాలను నాణ్యతతో నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలని వారికి సూచిం చారు. అనంతరం నూతన బోరును ప్రారంభించారు.

ప్రజా దర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయొద్దు: అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయ కుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఎస్పీకి ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప: ప్రతిష్టాత్మక కడప జిల్లాకు ఎస్పీగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన ఈజి అశోక్ కుమార్ నీతి నిజాయితీ నిర్భీతికి మారుపేరని, అల్ హబీబా విద్యా సంస్థల చైర్మన్ లయన్ పఠాన్ అక్బర్ ఖాన్ పేర్కొన్నారు.. మంగళవారం సీనియర్ పోలీస్ ఆఫీసర్ల విశ్రాంతి గృహము నందు ఎస్పి అశోక్ కుమార్‌ని లయన్ పఠాన్ అక్బర్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కడప జిల్లాకు అశోక్ కుమార్ ఎస్పీగా రావడం కడప జిల్లా ప్రజల అదృష్టమని కొనియాడారు. కడప జిల్లాలో ముఖ్యంగా రవీంద్ర నగర్ ప్రాంతంలోని యువత గంజాయి బారినపడి తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నా రని, అట్టి యువతను,గంజాయి బారిన పడకుండా తగు చర్యలు చేపట్టాలని అక్బర్ ఖాన్ ఎస్పీని కోరారు. పిదప దుశ్శాలువతో పూల బొకేలతో ఎస్పీ అశోక్ కుమార్‌ని లయన్ పఠాన్ అక్బర్ సన్మానించారు.

బ్రహ్మోత్సవాలలో ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరం లో ని దేవుని కడపలో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఎస్ మనోజ్ రెడ్డి. అధికారుల ఆదేశించారు. మంగళవారం మార్నింగ్ విజిట్ లో భాగంగా నాగరాజు పేట దేవుని కడప ప్రాంతాలను ఇంజనీర్ విభాగ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటేషన్ విభాగ, ఆర్ అండ్ బి విభాగ అధికారులతో కలిసి సందర్శించారు. నాగరాజు పేట కోటిరెడ్డి సర్కిల్ నందు క్లాప్ వాహనం యొక్క వివరాలను వార్డ్ శానిటేషన్ సెక్రటరీ వారితో చర్చిం చారు. దేవుని కడపలో ప్రాంతం నందు జరగబోవుచున్న బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఇంజనీరింగ్ విభాగ అధికా రులు, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు మరియు సానిటేష న్ విభాగ అధికారులతో వారికి కేటాయించినటువంటి విధులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ , సూపరెంట్ ఇంజ నీర్ చెన్నకేశవరెడ్డి, సిటీ ప్లానర్ రమణ , ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్షావల్లి , పాల్గొన్నారు

ఏడునెలలకే కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం

చంద్రబాబు తీరుపై ఎంపీ అవినాష్‌రెడ్డి ధ్వజం

విశాలాంధ్ర-పులివెందుల: అధికారం చేపట్టిన ఏడు నెలలకే కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆరోపించారు. అంతేకాదు పేకాలపై ఉన్న పట్టుదల పాలనపై అధికారపార్టీ నాయకు లకు లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు తాను వెంటాడుతునానే ఉంటానని ఆయన హెచ్చరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై ధ్వజమెత్తా రు. లింగాల మండలం చిన్నకుడాల గ్రామంలో మంగళవా రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ జిల్లా పులివెందుల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు నియోజక వర్గాల్లో అధికారపార్టీ నాయకుల కన్నులలో జూదం జోరుగా సాగుతోందన్నారు. కోట్లాది రూపాయల పెట్టుబడు లు వస్తున్నాయంటూ చంద్ర బాబు మరోసారి అపద్దాలకు తెరలేపారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కుంటి సాకులు వెతుక్కున్నారంటూ విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చే సమయానికి ఐదు లక్షల కోట్లు అప్పులు బడ్జెట్‌లో వంద కోట్లు మాత్రమే ఉనానయన్నారు. కానీ వైఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. కోవిడ్ తో రాబడి తగ్గినా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఏ మాత్రం వెనుకడుగువేయలేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత తాను హామీలు అమలు చేయలేనని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇక పైమూడు నియోజకవర్గాల్లో జూదం యధేచ్ఛగా సాగుతుం డటంతో చోరీలు కూడా అధికమయ్యాయన్నారు.

పులివెందుల ప్రాంతంలో ట్రాన్స్ ఫార్మర్లు చోరీలు కూడా జరుగుతున్నాయని, ఇటీవల ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు కూడా చోరీకి గురయ్యాయని ఆరోపించారు. చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్లు ఏమయ్యాయో కూడా పట్టించుకునే పరిస్థితుల్లో అధికారపార్టీ నాయకులు లేరన్నారు. ముగ్గురాయి దొంగ తనం చేశామా.. పేకాట ఆడిస్తున్నామా.. వైసీపీ కార్యకర్తల పై దాడి చేస్తున్నామా.. ఆలోచన తప్ప ఏ ఒక్క సమస్యపై దృష్టి సారించలేదన్నారు. అరటి ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు సాగు నీరు అడుగుతున్నారని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలా పాలపై బిజీగా ఉన్నా స్థానిక సమస్యలపై దృష్టి కేంద్రీకరిం చాలని తాను కోరుకుంటున్నట్లు అవినాష్‌రెడ్డి వెల్లడించారు.

రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు సేద్యపు విభాగపు విశ్వవిద్యాలయ అధిపతి డాక్టర్ భరత లక్ష్మి, మంగళవారం నాడు కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరుని సేద్య విభాగపు విశ్వవిద్యాలయ అధిపతి డాక్టర్ భరత లక్ష్మీ సందర్శించారు,ఈ సందర్భనలో భాగంగా మండల పరిధిలోని ఇప్పపెంట గ్రామంలో కవిశ్వర్ అనే రైతు పొలం లో వేరుశనగలో సమగ్ర కలుపు యాజమాన్య పద్ధతులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, కెవికె సమన్వయకర్త వీరయ్య, సేద్యపు విభాగం శాస్త్రవేత్త సాయి మహేశ్వరి మరియు రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బద్వేలు : సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, వాటిని అరికట్టడానికి అవసరమైన జాగ్రత్తల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు బద్వేలు పట్టణంలోని ఎస్.బి.వి.ఆర్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినులకు అర్బన్ సి.ఐ ఎం.రాజగోపాల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్, క్రైమ్ ఎగైనెస్ట్ విమెన్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, రూ. లక్ష పెట్టుబడి పెడితే 10 లక్షలు ఇస్తామని, విడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ చేస్తారని ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సత్యనారాయణ రవికుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్వా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు

పోలి చెరువులో ఐదు లక్షల చేప పిల్లలను వదిలిన చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: రాష్ట్రంలో వ్యవసా యంతో పాటు ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేసేం దుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట మండలం పోలి చెరువులో ఐదు లక్షల చేప పిల్లలను పోలిచెరువు చైర్మన్ మరియు టిడిపి శ్రేణులతో కలిసి చమర్తి జగన్ రాజు వదలడం జరిగినది. ఆయన మాట్లాడుతూ చెరువులు నీటితో కలకలాడుతున్నాయంటే ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలే కారణమని, చెరువులు నింపడానికి కాలువలను ఆధునికరిం చి ప్రతి నీటిబొట్టు వృధా కాకుండా చెరువులు కలకల్లాడేలా చర్యలు తీసుకుం టున్నామని, అలాగే చెరువుల్లో చేప పిల్లలను వదిలి అటు వ్యవసాయ రంగంతోపాటు ఇటు ఆక్వా రంగాన్ని కూడా అభివృద్ధి దిశగా నడిపించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నా మని ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో ప్రతి రంగాన్ని అభివృద్ధి దిశగా నడిపించి పారిశ్రామిక అభివృద్ధితో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోని మొదటి స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, ఆయన అడుగుజాడల్లో తాము కూడా ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ముందుకు సాగుతామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి పట్టణ మండల అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు. రూరల్ టిడిపి అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు. పోలి చెరువు నీటి సంఘం ప్రెసిడెంట్ నాగేశ్వర్ నాయుడు. టిడిపి నాయకులు కార్యకర్త లు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

రంగు పడలేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప సుందరికరణ లో భాగంగా పలు కూడళ్లలో ఏర్పాటుచేసిన కొన్ని విగ్రహాలను గాలికి వది లేసారు. గతంలో కమిషనర్ గా ఉన్న సూర్య సాయి ప్రవీణ్ చంద్ కూడలను సుందరంగా తీర్చిదిద్ది సంస్కృతి సాంప్ర దాయాలు, స్వాతం త్ర సమరయోధుల చిత్రాల తో కూడిన విగ్ర హాలను ఏర్పాటు చేశారు,. అయితే కమిషనర్ బదిలీపై వెళ్లిన తర్వాత వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దుమ్ము దులిపే వారే లేకపోయారు. అందులో భాగంగా నగరం లోని ఆర్ట్స్ కాలేజ్ మైదానం వద్ద ఏర్పాటు చేసిన వాకర్ నమూనాను రంగు లు వేయ కుండా అలానే వదిలేశారు. అలాగే చిలకల బావి వద్ద ఏర్పాటుచేసిన కలివికోడి. మోచం పాట వద్ద ఏర్పాటుచేసిన జింకల నమూనాల ను రంగులు వేయకుండా వదిలేశారు.

పోలీసుల వేధింపులతోనే తమ కుమారుడు మృతి

స్టేషన్ ఎదుట మృతుడి తల్లిదండ్రుల నిరసన

విశాలాంధ్ర-పులివెందుల: పోలీసుల వేధింపుల కారణంగానే తమ కుమారుడు మృతి చెందారని మృతుడి గంగాధర్ తల్లిదండ్రులు స్థానిక స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. కాగా ఇదే రోజు స్థానిక స్టేషన్ ఆవరణంలో గంగాధర్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించడం, ఆ తర్వాత వైద్యచికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయం విదితమే. అయితే ఆరోగ్య పరిస్థితి విష మించడంతో గంగాధర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతచెందాడు. ఈ విషయం తెలుసుకున్న గంగాధర్ తల్లిదండ్రులు, భార్య పిల్లలు స్టేషన్ ఎదుట బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

యూరియా కొరత లేదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలా పురం మండలంలో యూరియా కొరత లేదని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి తెలిపారు. కమలాపురం-2 రైతు సేవా కేంద్రంలో 440 బస్తాలు, గంగవరం 125, టి.చదిపిరాళ్ల 150, జంబాపురం 120, పొడదుర్తి రైతు సేవా కేంద్రంలో 100 బస్తాల చొప్పున యూరియా అందుబాటులో ఉందని ఏడీ స్పష్టం చేశారు.